


# ఇండియాలో సామాజిక పరిణామం

కె.ఎస్. చలం



# ఇండియాలో
# సామాజిక పరిణామం

కె.యస్. చలం

హైదరాబాద్ బుక్ ట్రస్టు

| | | |
|---|---|---|
| ధర | : | రూ. 100/- |
| మొదటి ముద్రణ | : | కళింగాంధ్ర ప్రచురణలు, విశాఖపట్నం, 2000 |
| HBT ముద్రణ | : | జనవరి 2015 |
| ప్రతులకు, వివరాలకు | : | హైదరాబాద్ బుక్ ట్రస్ట్,<br>ప్లాట్ నెం. 85, బాలాజీ నగర్,<br>గుడిమల్కాపూర్, హైదరాబాద్ - 500 006.<br>ఫోన్ : 23521849<br>www.hyderabadbooktrust.blogspot.com |
| ముద్రణ | : | అనుపమ ప్రింటర్స్, గ్రీన్ వ్యూ, 126 శాంతినగర్,<br>హైదరాబాద్ - 28 ఫోన్ : 23391364, 23304194<br>Email: anupamaprinters@yahoo.co.in |

# తొలి పలుకు

నా తెలుగు పుస్తకాల్లో ఎక్కువ ఆదరణ పొందిన యీ రచన పది పదిహేను సంవత్సరాలుగా పాఠకులకు అందుబాటులో లేదు. కాపీలన్నీ ఏడాదిలోనే అయిపోయాయి. చాలామంది యీ పుస్తకం కోసం సంప్రదిస్తూనే వున్నారు. నా దగ్గరున్న కాపీ కూడా ఎవరికో యివ్వటంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఒక కాపీ సంపాదించి మళ్ళీ చూశాను. ఈ పదిహేనేళ్ళలో చాలా మార్పులు వచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా విద్యా తాత్విక రంగాల్లో, ఉద్యమాల్లో 21వ శతాబ్దం భిన్నంగా వుండే పరిస్థితులు 20వ శతాబ్దంలోనే ప్రారంభమయ్యాయి. సామాజిక శాస్త్రాల అధ్యయనం, ప్రపంచీకరణలో భాగంగా అభివృద్ధి చెందిన దేశాలకు, మేధావులకే పరిమితమై వాటి అభ్యాసం, పరిశోధన భారతదేశంలో కుంచించుకుపోతున్నట్లు కనిపిస్తోంది. ఏ కొద్ది మహా పట్నాలకో పరిమితమైన సంస్థలు తప్పించి సమకాలీన సమాజంపై పెద్దగా విమర్శనాత్మక పరిశీలన చేస్తున్నట్లు కనిపించదు.

సామాజిక రంగంలో కొత్త సమస్యలు, హెచ్చుతగ్గులు ఒకవైపు, వైషమ్యాలు యింకొక వైపు పెరుగుతూనే వున్నాయి. ఈ నేపథ్యంలో దశాబ్దాల క్రితం రాసిన విషయాలకు యిప్పుడు Relevance వుంటుందా అని ఆలోచిస్తున్న క్రమంలో తెలుగు పాఠకులకు చారిత్రక పరిశీలనపై చెబితే ఎలా వుంటుందనే ఆలోచన వచ్చింది. నేను ఆర్థికశాస్త్ర ఆచార్యున్నే అయినప్పటికీ పర్లాకిమిడి కాలేజీలో ఆర్థికశాస్త్రం ఆనర్స్‌తోబాటు చరిత్ర కూడా యిష్టంగా చదువుకున్నాను. సామాజికశాస్త్ర అధ్యాపకులకు పునశ్చరణ తరగతుల్లో ఎన్నో ప్రయోగాలు చేశాను. అసలు యీ పాఠాలు చదివే వారి సంఖ్య తగ్గిపోతున్నట్లు తెలుస్తోంది. ఓపెన్ యూనివర్సిటీల పాఠాలు చదివి లోతుగా అవగాహన చేసుకునే అవసరం, శక్తి, సమయం యీ తరానికి వున్నట్లు కన్పించటంలేదు. చారిత్రక నేపథ్యం తెలుసుకోకుండా సమకాలీన సమాజంలో ఏ సమస్యనైనా అర్థం చేసుకోవటం కష్టం గదా! అందుకే చరిత్రకు సంబంధించిన ఒక ప్రత్యేక అధ్యాయం చేర్చటం జరిగింది. చివరి భాగంలో యిటీవల ప్రాచుర్యం పొందిన క్రోని కేపిటలిజం ఏ పరిణామంతో వచ్చి చేరిందో క్లుప్తంగా చెప్పటం జరిగింది. మొత్తం పుస్తకం మార్చటానికి సమయం సందర్భం చిక్కలేదు, అందుకే వున్నదాన్నే చిన్న మరమ్మత్తు చేశాను.

ఈ రచన ప్రచురణకు గీతా రామస్వామి గారి ప్రోత్సాహమే కారణం. నా రచన ఏదైనా అచ్చు వేయాలని చాలాసార్లు నన్ను అడిగారు. కొత్త రచన చేసే సమయం లేనందున, పాత రచననే సవరించి మీ ముందుంచుతున్నాను. దీన్ని ఆదరిస్తారని ఆశిస్తూ...

5 సెప్టెంబర్ 2014 **-ఆచార్య కె.యస్. చలం**

హైదరాబాద్

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | తొలిపలుకు | iii |
| | ముందుమాట | iv |
| 1. | సామాజిక పరిణామ అధ్యయన పద్ధతులు | 1 |
| 2. | చారిత్రక పరిశోధనలో వస్తున్న మార్పులు | 15 |
| 3. | ఇండియా మూల(మొదటి)వాసులు | 34 |
| 4. | ఇండియా ఫ్యూడలిజమ్ | 48 |
| 5. | ఆర్థిక పునాదులపై ఏర్పడ్డ హిందూమతం | 62 |
| 6. | జీవిత విధానంగా కులవ్యవస్థ | 73 |
| 7. | కుల సంఘాలు - సామాజిక చైతన్యం | 84 |
| 8. | నేటి దేశ ఆర్థిక స్వరూపం - భవిష్యత్తు | 108 |
| 9. | క్రోని కాపిటలిజమ్ - సమకాలీన ఆర్థిక చిత్రం | 117 |

# 1. సామాజిక పరిణామ అధ్యయన పద్ధతులు

సమాజానికి కేంద్రం మనిషి. ఈ మనిషి జంతువు నుండి విడివడి సుమారు 20 లక్షల సంవత్సరాలయిందని మానవ శాస్త్రవేత్తలు ఆధారాలతో నిరూపిస్తున్నారు. అయితే తన కాళ్ళమీద నిట్టనిలువుగా నిలబడే యీనాటి మనిషికి పూర్వ రూపం సుమారు 6 లక్షల సంవత్సరాలనాడు వచ్చింది. చిన్న చిన్న పరికరాలను ఉపయోగించి మనిషి 2 లక్షల సంవత్సరాలనాడు, నేటి ఆధునిక మనిషి ఆహార సేకరణ దశలో 50 వేల సంవత్సరాలనాడు ఆవిర్భవించాడు. మనిషి సంపూర్ణుడు అయ్యాడని అతని గూర్చి అధ్యయనం చేస్తున్న శాస్త్రవేత్త అంగీకరించడు. అలాగే యీ మనిషి మిగతా జంతువుల కంటె భిన్నమైన వాడుగా ఎదగడానికి యితనికి ఉపయోగపడింది మనిషికి వుండే “మెదడు”. అది ఆలోచించగలదు, జ్ఞానాన్ని పోగుచేసుకొని ఆ జ్ఞానాన్ని తన సుఖానికి అనుకూలంగా మార్చుకోగల శక్తి సామర్థ్యాలను యీ పరిణామ క్రమంలో సంతరించుకుంటూ ముందుకు ఎదుగుతున్నాడు మానవుడు. ఈ మానవ పరిణామ క్రమంలో ఒక నాగరికతను సృష్టించాడు. ఆ నాగరికతలో ముఖ్యమైనది సామూహిక జీవితం, సమాజ నిర్మాణం. ఆ సమాజం కూడా మార్పులకు చేర్పులకు గురౌతూ రావటం మనిషి సాధించిన ఒక గొప్ప ప్రకృతి సిద్ధమైన బహుమతి. అందుచేత మానవుని అనేక పరిణామాలలో అతను సృష్టించుకున్న సమాజ పరిణామం అద్వితీయమైనది. ఈ సమాజ నిర్మాణం, దాని మార్పులు కూడా మనిషి తాలూకా వివిధ రూపాలులాగా, వివిధ ప్రాంతాలలో అనేక విధాలుగా రూపాంతరం చెందుతూ వస్తోంది. దాన్ని అధ్యయనం చేయాలంటే మనిషి నిర్మించుకున్న తాత్విక ఆలోచనలను, ఆ ఆలోచనలతో సత్యాన్వేషణ కోసం అతడు జరిపిన నిరంతర అధ్యయనాన్ని మనం అర్థంచేసుకోవాలి. ఏ దశలోనూ అతని ఆలోచన ఒకే విషయంపై కేంద్రీకరించి అదే అసలైన సత్యం, దీన్నిమించి యింకేమీ లేదని పేర్కొనలేదు. అలా నమ్మి ఆ ఆలోచనలతో ఆగిపోయివుంటే అతని పరిణామం, ఆ పరిణామాలతోబాటు సామాజిక పరిణామం ఆగి పోయి వుండేది. అలా స్థిరంగా ఆలోచించిన మానవ సమూహాలు ఆ దశలోనే యిప్పటికీ కొనసాగటం, వారి భౌతిక ప్రపంచాన్ని విడిచి భిన్నంగా ముందుకు కొనసాగలేకపోవటం చూస్తూనే వున్నాము. అదే విధంగా సిద్ధాంతాల రూపకల్పనలో మొండిగా నిలబడిన జాతులు, నిశ్చలంగా ఏ మార్పు లేక పిడివాదం చుట్టూ నిర్మించిన సామాజిక ప్రయోగాలు కొత్త సిద్ధాంతాల రాకతో పేకమేడల్లా కూలిపోయిన సంఘటనలు చరిత్రలో వున్నాయి. ముఖ్యంగా భారతీయ దార్శనిక చరిత్రలో యిటువంటి సంఘటనలు కోకొల్లలు. అలాగే ఆ సిద్ధాంతాల వెనుకగల భౌతిక కారణాల మార్పులను కూడా మనం అర్థం చేసుకోవాలి.

మనిషి ఆలోచనలతో ప్రారంభమైన యీ తాత్విక ఆలోచన మన దేశంలో క్రీ॥పూ॥ 5 వేల సంవత్సరాల నుండి వుందనటానికి హరప్పా నాగరికతలో ఆధారాలు వున్నాయి. మనిషి సత్యాన్వేషి. ఈ సత్యాన్ని నిర్ధారించటానికి అనేక ప్రమాణాలను వెతికి పట్టుకున్నాడు. వీటినన్నింటినీ మనం యిక్కడ పరిశీలించ వీలులేదు.

సత్యం దేని ద్వారా నిర్ధారించాలి? అబద్ధం అంటే సత్యంకానిదంతా అబద్ధమేనా? సత్యం, అబద్ధం కాని తృతీయ అంశం వుండదా? అలా అయితే శాస్త్రవేత్తలు ప్రయోగాల కోసం నిర్మించే ఊహాజనిత ప్రతిపాదనలు ఎందులోకి వస్తాయి? ఇలా మనం ఒక అంశం తరువాత యింకో అంశాన్ని వివరించుకుంటూ పోతే సిద్ధాంతాలూ, పద్ధతులు, ప్రయోగాలు, శాస్త్రీయ విజ్ఞానంకు అవసరమైన వివరాలు తెలుసుకోవచ్చు. నేటి విజ్ఞాన శాస్త్రం, అందులో భాగాలైన సామాజిక మానవ శాస్త్రాలు, పద్ధతి – ప్రయోగాల నిర్మాణంలో ఎంతో ఎత్తుకు ఎదిగాయి. అలాగే ఎన్నో సంఘర్షణలకు కూడా లోనవుతూ వున్నాయి. అది సహజం. మానవ పరిణామం యిక్కడితో ఆగిపోతుందని ఎవరూ అనుకోవటంలేదు గదా!

భారతీయ దార్శనికులు సత్యాన్ని తెలుసుకోవటానికి 1) ప్రత్యక్షం 2) అనుమానం 3) ఆప్తవాక్యం అన్న ప్రమాణాలను తయారు చేశారు. వీటి చుట్టూ తత్వశాస్త్రం, వేదాంతం చాలా కాలం ప్రదర్శనలు చేశాయి. తరువాత 8 ప్రమాణాలు వచ్చాయి. అవి మొదటి మూడుతో బాటు 1) చారిత్రక ప్రమాణం 2) అర్థాపత్తి ప్రమాణం 3) సంభవ ప్రమాణం 4) అభావ ప్రమాణం 5) ఉపమాన ప్రమాణం. అయితే యీ ప్రమాణాల రూపకల్పనలో తర్కాన్ని, అనుభవాన్ని వేదికగా చేసుకుని సత్యాన్వేషణ ప్రారంభించారు. ఆ విధంగా శాస్త్ర విజ్ఞానం అక్కడ అభివృద్ధి చెందుతూ వచ్చింది. అయితే యీ అన్వేషణలో అన్ని దేశాల జాతుల ఆలోచనలు, తాత్విక చింతనల మేళవింపు వున్నది. గాని పశ్చిమ దేశాలు విజ్ఞాన శాస్త్రాన్ని ఒక పద్ధతి ప్రకారం 17వ శతాబ్దం నుండి అభివృద్ధి చేయటానికి కృషి చేశాయి. అందుకు ప్రాథమిక దశలో ఇంద్రియ అనుభవానికి రానిది ఏదీ విజ్ఞానం కాదు అన్న దాంతో ప్రారంభమయిది. తరువాత కాలంలో ఆస్ట్రియా దేశానికి చెందిన 'వియన్నా సర్కిల్' మొదట కొన్ని 'ప్రొటాకాల్ స్టేట్‌మెంట్సు' రూపంలో కొన్ని ప్రతిపాదనలు చేసి వాటిని నిరూపించటానికి ప్రయత్నించి దాని ద్వారా వచ్చిన దాన్ని విజ్ఞానంగా పేర్కొన్నారు. అందుకు గణాంక, తర్కశాస్త్రాల నుపయోగించుకున్నారు. అయితే యిది ఎంతోకాలం కొనసాగలేదు. ఎందుచేతనంటే, ఇంద్రియ జ్ఞానమే గాకుండా వేరే పద్ధతుల్లో కూడా జ్ఞానం వస్తుందని నిరూపించటంతో, విజ్ఞాన పద్ధతుల్లో కొంత స్తబ్ధత వచ్చింది. గతంలో నిర్మింపబడ్డ సిద్ధాంతాలు తప్పని, కొత్త విజ్ఞాన సూత్రాల ఆవిష్కారంతో నిరూపించబడ్డాయి. కొత్త పద్ధతులు, నూతన పరికరాల ఆవిర్భావంతో గతంలో చెప్పిన సిద్ధాంతాలే మళ్ళీ ప్రయోగాల ద్వారా నిరూపించినప్పుడు పాతవి తప్పుల తడకలుగా కన్పించాయి. ఇలా

శాస్త్రీయ విషయాల మధ్య పోటీ ఏర్పడి ఆ సిద్ధాంతమే సంక్షోభానికి గురై ఒక విజ్ఞాన విప్లవం వచ్చింది. అందుచేత ఏ సిద్ధాంతమూ ఎల్లవేళలా ఒకేలా వుంటుందనుకోవటం సరికాదు. నూతన సూత్రాల ఆవిష్కరణల ద్వారా విజ్ఞానం పెరుగుతుంది. అది విజ్ఞాన శాస్త్రాలయినా సామాజిక శాస్త్రాలయినా ఒకటే. అయితే శాస్త్ర జ్ఞానాన్ని మదించటానికి కొన్ని పద్ధతులను ఆధునిక శాస్త్రాలు రూపొందించుకున్నాయి. ఏ విజ్ఞానమయితే వీటి మదింపుకు లొంగివుంటుందో దాన్ని విజ్ఞానశాస్త్రం అంటున్నారు. ఇది 1) చూడటం – ప్రయోగించటం 2) విభజించటం – కొలవటం 3) ప్రయోగానికి వుపయోగించే పరికరాలు 4) శాస్త్ర సూత్రాలు, నియమాలు, వాటిపై ఆధారపడి నిర్మించిన సిద్ధాంతాలు. వీటినాధారం చేసుకొని నిర్మించిన జ్ఞానం, విజ్ఞానం అవుతుంది. ఇవి అన్ని దేశాల్లోను, అన్ని కాలాల్లోను వుపయోగించిన ఒకే విధమైన నిర్ధారణకు, విలువకు రావటానికి వీలుంటుంది. అందుకే అది విజ్ఞానమయింది. ఇది భౌతిక శాస్త్రాలకే గాకుండా, మానవ శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలకు కూడా వర్తిస్తుంది.

**భావవాద, భౌతికవాద సిద్ధాంతాలు :**

మానవ నాగరికత ప్రాథమిక దశలో తాత్విక ఆలోచనలు మొదలయినప్పటికీ, ఉత్పత్తి, మిగులు అన్న వాటి ఆర్థికరంగ ప్రవేశంతోనే తాత్విక ఆలోచనలకు వెసులుబాటు వచ్చింది. మానవుని తాత్విక ఆలోచనలు, వాటిపై నిర్మించే సిద్ధాంతాలను ముఖ్యంగా రెండు వాదాలుగా, భావవాదం, భౌతిక వాదాలుగా పేర్కొనవచ్చు. వీటినాధారంగా చాలా సిద్ధాంతాలు అభివృద్ధి చెందాయి. అవి శాస్త్ర పరిశీలనను ప్రభావితం చేస్తున్నాయి. అందుకే వాటి గూర్చి యిక్కడ చర్చించవలసి వచ్చింది.

భావవాదానికి లేక ఆత్మాశ్రయ వాదానికి భావమే ప్రధానం. భావం వినా భౌతిక ప్రపంచంలేదు అని అనుకుంటున్నాం. కాబట్టి భౌతిక ప్రపంచం వుంది. ఈ భావవాదం ఎంతో పరిణితిచెంది ఇండియాలో మాయావాదంగా కూడా ప్రాచుర్యం పొందింది. ఈ దేశంలో ముస్లింల ప్రవేశం తరువాత, సిద్ధాంతాల వాద ప్రతివాదాలతో విసిగిపోయారు జనం. ఇహ సుఖాలకు దూరంగా వుండమని ప్రజలకు చెప్పి అన్ని సౌఖ్యాలు అనుభవిస్తున్న తత్వవేత్తలు రాజాశ్రయాల్లో ఒకవైపు, ముక్తికి భావవాద యుక్తమైన ప్రబోధాలను ప్రచారం చేసే ముక్తిదాతలు యింకొకవైపు ప్రబలినరోజులవి. అందుకే ప్రజలు భౌతికపరమైన యిహ లోక సుఖాల కోసం అప్పటికి మరుగున పడిన తంత్రవాదాన్ని ఆశ్రయిస్తున్నారు. ఆ కాలంలోనే శంకరుని మాయావాదం వచ్చింది. రాజులు, సామంతులు, మహంతలు సుఖపడడానికి, దాసులూ, శిల్పులూ, సేవక కులాలు సకల సౌకర్యాలను వారికి అందించే ధర్మం వారి కర్మగా ప్రచారం జరిగింది. అయితే ఉన్నత కులాల సుఖం సామాన్య జనానికి మాయగా, బ్రహ్మ ఒక్కటే సత్యం మిగతాది అంతా మిధ్య అని సామాన్య జనం తిరుగుబాటు

చేయకుండా వుండే ఒక సిద్ధాంతం అవసరమయింది. అందుకే శంకరుడు దేశంలో వున్న వివిధ బ్రాహ్మణ మతస్తులను అందరినీ కలిపి మఠాలను నెలకొల్పి మాయా వాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చాడు. అందుకే సర్వం బ్రహ్మమయమైనప్పుడు మాయకు స్థానంలేదు గదా! అని ప్రశ్నిస్తే, ఆ ప్రశ్నే తప్పని, తర్కబలంతో సత్యాన్ని ఆవిష్కరింప జాలమని కేవలం వేదాలు, ఉపనిషత్తులు లేక శబ్దం ద్వారానే సత్యాన్ని నిరూపించగలమని శంకరుడు వాదించాడు. ఈ మాయావాదం తాంత్రికుడైన చండాలుని ప్రశ్నలకు తుత్తినియలైన వైనం అందరికీ తెలిసిందే. ఇప్పుడు కూడా దేశంలో పరిస్థితి అన్నింటికి భిన్నంగా లేదు. ప్రజలకు భావవాదంపై ఆధారపడ్డ మత నమ్మకాల్ని ప్రచారం చేసి, దానికి భిన్నమైన భౌతిక సుఖాలను తమ వర్గం వారికి అందించే అద్భుత ద్వైత సిద్ధాంతాన్ని ఆచరణలో చూస్తున్నాం. అందుకే నూతన ప్రభుత్వ ఆవిర్భావంతో భౌతికవాదులంతా భావవాదులైపోయారు.

భావ వాదానికి భిన్నమయినది భౌతికవాదం. దీన్ని అత్యున్నత సిద్ధాంతంగా తీర్చిదిద్దిన మార్క్స్ "ఉనికిని నిర్ణయించేది మానవుల చైతన్యం కాదు. తద్విరుద్ధంగా వారి సాంఘిక స్థితి వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది" అన్నాడు. సమాజం యొక్క ఉత్పత్తిశక్తులు అప్పటి ఉత్పత్తి సంబంధాలతో ఘర్షణపడి ఒక విప్లవయుగం ప్రారంభమవుతుంది. ఆర్థిక పునాది మారడంతో దానితో సంబంధం గల బాహ్యరూపం కూడా మార్పుకు గురౌతుంది. ఇలా సమాజ పరిణామాన్ని అర్థం చేసుకోవటానికి గతితర్కం మీద ఆధారపడే చారిత్రక భౌతికవాదాన్ని ఒక సిద్ధాంతంగా రూపొందించారు. ఈ సిద్ధాంతం ప్రకారం సమాజం వివిధ చారిత్రక దశల్లో ఎటువంటి ఉత్పత్తి పద్ధతులను అనుసరించి ఎటువంటి సమాజాలను నిర్మించిందో, ఒక సమాజం తాలూకా నాశనం దాని గర్భంలో ఎలా బంధించబడి వుందో, అది మళ్ళీ విరుద్ధ శక్తుల సంఘర్షణ మూలంగా నూతన సమాజ నిర్మాణానికి ఎలా దారి తీస్తుందో శాస్త్రీయంగా వివరిస్తుంది. అయితే గతి తర్కాన్ని మొట్టమొదట ఉపయోగించిన వాళ్ళు భారతీయ దార్శనికులు – చార్వాకులు, బౌద్ధులు. ధర్మకీర్తి, దిగ్నాగుడు అనే బౌద్ధ తార్కికులు ఆచరణ, ప్రయోగాలను ప్రమాణాలుగా స్వీకరించి అందుకు వేదాలు నిలవవు కాబట్టి వాటిని త్రోసి రాజన్నారు; వేదాలపై ద్వేషంతో కాదు అని రాహుల్ సాలంకృత్యాయన్ అంటారు. అయితే యీ గతితర్కం ఒక వాదంగానే మిగిలింది తప్ప సమాజ పరిణామాన్ని విశ్లేషణ చేసి అర్థం చేసుకునేందుకు అంతగా ఉపయోగపడలేదు. భౌతికవాదం బాగా అభివృద్ధి చెందిన తరువాతే అది సాధ్యమయింది. మరీ ముఖ్యంగా యాంత్రిక భౌతిక వాదం నుండి బయటపడి పెట్టుబడిదారీ వ్యవస్థకు కావలసిన మిగులు అభివృద్ధి చెందుతున్న దశలో యీ వాదం బలం పుంజుకుంది. అందుకే బౌద్ధులు "కారణ సమూహ వాదం" ద్వారా, నేటి గతితార్కిక భౌతికవాదులు మళ్ళీ కార్యాచరణ సంబంధాల ద్వారా ఒక సమాజం నుండి వేరొక సమాజం ఎలా ఉద్భవిస్తుందో వివరించలేకపోయారు.

అందుకే ఆ సిద్ధాంతాలను ఆచరించిన వారెవరూ సామాజిక పరిణామాల్ని శాస్త్రీయంగా అర్థం చేసుకోలేకపోయారు. ఆ పనిని "గతి తార్కిక చారిత్రక భౌతికవాదం" చేయగలిగింది. అందుకే గతితార్కిక భౌతికవాదం ఒక శాస్త్రీయ సిద్ధాంతంగా ఎదుగుతూ ఎన్నో సామాజిక, విజ్ఞాన శాస్త్రాలను ప్రభావితం చేస్తూ వుంది.

## రాజకీయాలను ప్రభావితంచేసే ఆర్థిక సిద్ధాంతాలు :

అయితే యీ విజ్ఞాన విషయాలను ఆవిష్కరించడంలో సిద్ధాంతాలు, నమ్మకాలు కూడా ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తున్నాయనటంలో సందేహంలేదు. అందులో ముఖ్యంగా ఆర్థిక సిద్ధాంతాల యొక్క ప్రభావం మిగతా శాస్త్రాల మీదకూడా వుంది. మానవ నాగరిక చారిత్రక పరిణామం వివిధ దశలుగా కొనసాగుతూ వస్తోందని తెలుసుకున్నాం. ఈ చారిత్రక పరిణామ క్రమంలో మానవ జీవితంలో మనుగడకు కావలసిన అతి ప్రధానమైన ఆర్థిక పరిస్థితుల యొక్క ప్రభావం చాలా వుందని చరిత్రకారులంటారు. మానవ సమాజం అభివృద్ధి కూడా యీ ఆర్థిక పరిస్థితుల మీద, మిగతా యితర కారణాల మూలంగా కూడా జరిగిందని అర్థం చేసుకుంటే, ఆర్థిక సిద్ధాంతాలు, వాటి ఆచరణ మూలంగా వచ్చే రాజకీయ పరిణామాలను అర్థం చేసుకోవటం సులభతరమౌతుంది. ఆర్థికశాస్త్రం ఆవిర్భవించకముందే ఆర్థిక పరిస్థితులు మనిషిని శాసిస్తూ వచ్చాయి. అయితే రాజ్యం ఏర్పడిన తరువాత ప్రభుత్వ విధానాల రూపకల్పనలో రాజకీయాలు ప్రముఖ పాత్ర వహిస్తూ వచ్చాయి. అసలు ఆర్థిక విధానాలను చివరకు అమలు చేసేది రాజకీయాలతో ప్రమేయం వున్న ప్రభుత్వమే కాబట్టి యీ రెండిటికి అవినాభావ సంబంధం వున్నది. అయితే యిక్కడో ప్రధానమైన తేడాను మనం గమనించాలి. రోబిన్‌సన్ క్రూసో వంటి వ్యవస్థలో ఆర్థిక విధానాలు, ముఖ్యంగా ఉత్పత్తి, వినియోగం, ఉత్పాదకశక్తిని పెంచటం, ఉత్పత్తి శక్తులను పెంచుకోవటం వంటి ప్రక్రియలు వుంటే వుండవచ్చును గాని, రాజకీయ వ్యవస్థ అవసరం వుండదు. ఆ అవసరం సమాజం వుంటేనే వస్తుంది. అరిస్టాటిల్ అన్నట్లు "మనిషి రాజకీయ జంతువు". ఆ రాజకీయ చైతన్యం కుటుంబం, గ్రామం, రాజ్యం యీ విధంగా సమాజం సంక్లిష్టం అవుతూపోతున్న కొద్దీ అభివృద్ధి చెందుతూ వస్తుంది. అదే విధంగా ఆర్థిక పరిస్థితులు కూడా ఎప్పుడూ ఒకేలా లేవు. అవి కూడా తరతరానికి మార్పు చెందుతూ వస్తుంటాయి. గాని ఆధునిక విశ్లేషణలో ఆర్థిక విషయాలను, రాజకీయ విషయాలను వేరు వేరుగా చూడటం చేత వాటి మధ్యగల అవినాభావ సంబంధాన్ని వాటి అభావాన్ని అర్థంచేసుకోవటం జటిలమైపోయింది. అందుకే సాంప్రదాయక ఆర్థిక శాస్త్రవేత్తలు ఆర్థిక విషయాలను, రాజకీయ విషయాలను వేరు చేసి చూడలేదు. రెంటిని కలిపే విశ్లేషణ చేశారు. అవగాహన చేసుకొన్నారు. అందుచేతనే రాజకీయ అర్థ శాస్త్ర ఆవిర్భావానికి

కారకులయ్యారు. ఏది ఏమైనప్పటికీ రాజకీయాలను విశేషంగా ప్రభావితం చేసేవి ఆర్థిక సిద్ధాంతాలు, విధానాలే కాబట్టి వీటి మధ్యగల సంబంధాన్ని తెలుసుకుందాం.

సమాజం వర్గాలుగా విభజన జరగక మునుపు, వ్యవసాయం, పరిశ్రమలు అంతగా అభివృద్ధి చెందని దశలో రాజ్యం ఆవిర్భవించటానికి అవకాశమేలేకపోయింది. ఎప్పుడైతే వ్యవసాయం అభివృద్ధి చెంది మిగులు అన్నది ఏర్పడిందో, ఆనాటి నుండి నాగరిక సమాజం ఏర్పడటం, రాజకీయ వ్యవస్థ ఏర్పడటము కూడా జరిగింది. సింధులోయ నాగరికతలో మనం అవగాహన చేసుకున్నది యిదే. నేటి ఇరాక్, ఇరాన్ ప్రాంతం నుండి వలస వచ్చిన అనాగరిక ఆర్యతండాలు యీ నాగరికతను నాశనం చేశాయి. కాని, దాని స్థానంలో వెంటనే ప్రత్యామ్నాయాన్ని నిర్మించుకోలేకపోయాయి. అందుకు కారణం, ప్రధానంగా యీ తెగలు స్థిర వ్యవసాయం సాగించి మిగులును వృద్ధి చేసుకోకపోవడమే. ఆ అభివృద్ధి కొన్ని వందల ఏళ్ళ తరువాత జరిగింది. అలా జరిగిన తరువాత సమాజాన్ని నియంత్రణ చేసే యంత్రాంగం కావలసి వచ్చింది. అందుకే క్రీ॥పూ॥ 3వ శతాబ్దం నాటికి చాణుక్యుడు అర్థశాస్త్రం రాయవలసిన అగత్యం ఏర్పడింది. ఇక్కడో ముఖ్యమైన విషయం గమనించాలి. గ్రీకు రాజకీయశాస్త్ర పితామహుడు అరిస్టాటిల్, భారత రాజనీతిశాస్త్ర పితామహుడైన చాణుక్యుడు, సమకాలీనులు కాకపోయినా ఇరువురు ఒకే విధమైన పద్ధతిలో పెరిగి యీ శాస్త్రాలను అభివృద్ధిచేసి రాజకీయ ఆర్థిక సిద్ధాంతాలను ప్రభావితం చేశారు. అరిస్టాటిల్ అలెగ్జాండరును, చాణక్యుడు చంద్రగుప్తుని ఈ విధంగానే ప్రభావితం చేశారు. అయితే వీరిద్దరిని కూడా ఆనాటి పరిస్థితులే ప్రభావితం చేశాయి అన్నది మనం గుర్తుంచుకోవాలి. అరిస్టాటిల్ సిద్ధాంతాలు వర్గ సమాజ అభివృద్ధికి దారితీస్తే, చాణక్యుని సిద్ధాంతాలు భారతదేశంలో వర్ణ వ్యవస్థ నుండి కులవ్యవస్థకు సమాజాన్ని నడిపించే దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తూ వచ్చాయి. వీరిరువురి ప్రభావం యీనాటి వరకు ఈ దేశాల్లో వున్నాయంటే ఆశ్చర్యపోవనసరం లేదు. ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీ, ఆ పార్టీలోని సిద్ధాంతకర్తలు చాణుక్యుని అనుసరిస్తున్నారు. ఈ విషయం తెలిసి కూడా ప్రజలను అప్రమత్తులను చేయలేని మేధావులు ఏ కోవకు చెందుతారు?

ఇక భారతదేశంలో వ్యవసాయం అభివృద్ధిచెంది వాణిజ్యం ప్రవేశించే దశలో గోమాంస భక్షకులైన పురోహిత వర్గం వ్యవసాయాభివృద్ధికి ఆటంకంగా వుండడం చేత వ్యవసాయం చేసుకొనే విశ్‌లు లేక వైశ్యులు బౌద్ధమతాన్ని అవలంబించి బ్రాహ్మణ మతంపై దాడిచేశారని కోశాంబి వంటి చరిత్రకారులు సిద్ధాంతీకరించారు. చివరకు ఈ పురోహిత వర్గంలోని గోమాంస భక్షకులు మొత్తం మాంస భక్షణ విసర్జించేవరకు ఈ దేశంలో నిలదొక్కుకోలేక పోయారు. ఈ ఆర్థిక పరిస్థితుల క్రమంలో అనేక రాజకీయ పరిణామాలు భారతదేశంలో జరిగాయి.

మరి అధునిక ఆర్థికశాస్త్ర పితామహుడైన ఆడమ్‌స్మిత్ తన స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతాన్ని శ్రమ విభజన ఆర్థికాభివృద్ధి సిద్ధాంతాలను ప్రచురించటానికి ప్రధాన కారణం ఇంగ్లండ్‌లో భూస్వామ్యపు వ్యవస్థ అంతరించి, పారిశ్రామిక విప్లవం వైపు ఆ దేశం పయనించటం. అందుకు కావలసిన స్వేచ్ఛాయుత వాణిజ్యం, దానికి సంబంధించిన ఆర్థిక విధానాల రూపకల్పన అవసరమయ్యింది. ఆడమ్‌స్మిత్ సిద్ధాంతాలను ఆనాటి బ్రిటీష్ ప్రధానమంత్రి లార్డ్‌నార్త్ తన రాజకీయ సిద్ధాంతంగా ఉపయోగించుకున్నాడు. భారతదేశ రాజకీయాలను బ్రిటీష్ పాలకుల ద్వారా ప్రభావితం చేసింది రికార్డో భాటక సిద్ధాంతం, బెంథామ్ తాలూకా ప్రయోజన సిద్ధాంతం, మిల్‌యొక్క రెవిన్యూ డిస్పాచ్ అన్నవి ఈనాడు చరిత్రకారులు అంగీకరిస్తూ నిర్ధారిస్తున్న విషయాలు. దీన్నే కొంచెం వివరణాత్మకంగా చెప్పాలంటే, భారతదేశ రాజకీయాలను 19వ శతాబ్దంలో ప్రభావితం చేసిన తండ్రీ కొడుకులైన మిల్స్, ఈస్ట్ యిండియా కంపెనీలో ఉద్యోగిగా వున్న "జాన్ స్టూవర్ట్ మిల్" తన రెవెన్యూ డిస్పాచ్‌ల ద్వారా, బ్రిటిష్ పాలకుల రాజకీయాలను ముఖ్యంగా భారతదేశంలో వారి పరిపాలనా సిద్ధాంతాలను ప్రభావితం చేశాడు. ఈస్ట్ యిండియా కంపెనీ వారికి ట్రయినింగ్ యిచ్చే కాలేజీలో పనిచేసే మాల్తస్ కూడా యిందుకు కొంతవరకు బాధ్యుడు. వీరంతా బెంథమ్ తాలూకా ప్రయోజన సిద్ధాంతం అంటే అత్యంత అధిక సంఖ్యాకులకు అత్యంత ప్రయోజనం చేకూరే సిద్ధాంతాన్ని ముఖ్యంగా దానికి దోహదపడే వ్యక్తి స్వేచ్ఛను ప్రచారం చేసే సిద్ధాంతకర్తలు. అందుచేత, భారతదేశంలో భూమిని కౌలుకివ్వడం ద్వారా, రైత్వారి పద్ధతులు ప్రవేశపెట్టడం ద్వారా రాజ్యం స్వాధీనంలో వున్న భూమి పర్మినెంట్ సెటిల్‌మెంట్‌తో ప్రజలకు అందజేస్తే ప్రభుత్వానికి రావలసిన భాటకం పెరుగుతుంది, తద్వారా ప్రజల ప్రయోజనం కూడా పెరుగుతుందనే సిద్ధాంతాన్ని ప్రబోధించి ఆనాటి బ్రిటీష్ పాలకులను, వారి విధానాలను ప్రభావితం చేశారు.

అలాగే రాబర్ట్ ఓవెన్ తన ఊహాజనిత సామ్యవాద సిద్ధాంతాన్ని ప్రచారం చేశాడు. దానివలన ఉత్తేజం పొంది చాలా మంది సోషలిస్ట్ పార్టీలను నెలకొల్పేందుకు అతడు కారకుడయ్యాడు. పెట్టుబడిదారి వ్యవస్థలో శ్రామికుని శ్రమ వస్తువుగా మార్చి, అతడు దోపిడీకి గురై మిగులును సృష్టించి తను సర్వనాశనం అవుతూ పెట్టుబడిదారి వ్యవస్థను నిర్మిస్తూ కూడా చివరకు దాని నాశనానికి కారణభూతుడౌతాడనీ చెప్పిన మార్క్స్ సిద్ధాంతాన్ని రాజకీయాలకు జోడించి ప్రపంచ చరిత్రలో మొట్టమొదటిసారి ఒక వినూత్న ప్రయోగాన్ని చేశాడు లెనిన్. అక్టోబర్ విప్లవం తరువాత ప్రపంచ జనాభాలో సగానికి పైగా ప్రజలు యీ సిద్ధాంతాల వెలుగులో నడిచారు. ప్రపంచంలో సుమారు 100 దేశాల్లో కమ్యూనిస్ట్ సోషలిస్ట్ పార్టీలు పనిచేస్తున్నాయంటే వాటిని ప్రభావితం చేసిన సిద్ధాంతం – మార్క్సిజం అన్నది అందరికీ తెలిసిన విషయమే.

ఈనాడు ప్రపంచ మేధావి వర్గం, సోవియట్ పరిణామాలకు స్పందించి, తమ దేశ రాజకీయాలను మార్చుకుంటున్న దశ ఒకటి వచ్చిందనే కొంతమంది వాదన నిజమైతే, ఆర్థిక సిద్ధాంతాలు రాజకీయాలపై చూపే ప్రభావం బ్రహ్మాండమైనదని రుజువవుతుంది. అసలు సోవియట్ రష్యా, తూర్పు యూరప్‌లో వచ్చిన పరిణామానికి నిజానికి ఆదేశాల్లో చాలా కాలంగా వస్తోన్న ఆర్థిక విధానాల పర్యవసానంగా మనం గుర్తించాలి. విత్తు ఎటువంటిదైతే చెట్టుకూడా అటువంటిదే వస్తుందన్నది నిజమైతే నేటి పరిణామాలకు అసలు కారణం, ఆ దేశాల్లో వర్గాలు నిర్మూలించబడలేదని, నిజానికి ఒక ప్రత్యేక వర్గం సోషలిస్ట్ పేరు మీదుగానే ఆవిర్భవించిందని, ఒక్క సోవియట్ రష్యాలోనే దాని సంఖ్య సుమారు 5 కోట్లు వుంటుందని, అది ఆ జనాభాలో 8 శాతం వుండటం చేత వాటి ప్రభావంతో ఉత్తేజం పొందిన గోర్బచేవ్ సోవియట్ రాజ్యాంగంలో వ్యక్తిగత ఆస్తి హక్కుకు 1990లో పునరుద్ధరించి, ఒకే ఏడాదిలో బ్రహ్మాండమైన రాజకీయ సంచలనానికి మార్గం చూపాడని మనం అర్థం చేసుకోవాలి. విశేషం ఏమంటే, యీ మార్పులన్నీ యూరప్‌లో వున్న కాస్తంత అభివృద్ధి చెందిన దేశాలలో వచ్చాయి గాని ఇంకా తమ స్థితిని మెరుగు పరచుకొంటూ, ఆర్థిక విధానాలను మార్చుకుంటూ పోతున్న ఆసియా దేశాలైన చైనా, అప్పటి కొరియా, వియత్నాం, అటువంటిదే అయిన క్యూబాల్లో యింకా మార్పులు రాలేదన్నది గమనార్హం. ఈ విధంగా ప్రపంచంలో ఏవిధమైన రాజకీయమైన సంచలనం, మార్పు జరిగినా దాన్ని ప్రభావితం చేస్తున్నది, చేసింది కూడా ఆర్థిక సిద్ధాంతాలు, విధానాలేనన్నది యధార్థం.

నేటి భారతదేశ రాజకీయ జీవనాన్ని ప్రభావితం చేస్తున్న గాంధీ, నెహ్రూ, లోహియ, అంబేడ్కర్ వంటి నాయకుల సిద్ధాంతాలు కూడా ప్రధానంగా ఆర్థిక విషయ ప్రధానమైనవి. ఈ దేశ ప్రజల్లో అత్యధిక శాతం ప్రజలకు ఆర్థిక వనరులు అందుబాటులోకి రావాలంటే, యీదేశ సామాజిక పరిస్థితులను అవగాహన చేసుకుంటూ, ఆర్థిక విధానాలను రూపకల్పన చెయ్యాలనే భారతీయమైన సిద్ధాంతాలను రూపొందించిన యీ నాయకుల ప్రభావం నేటి భారత రాజకీయ జీవితాన్ని, సిద్ధాంతాలను ప్రభావితం చేస్తున్నాయి అన్నది యిటీవల కాలంలో వస్తున్న మార్పులే అందుకు ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. ఆర్థిక సిద్ధాంతాలు, రాజకీయాలు అన్నప్పుడు యీనాడు ప్రధానంగా అందరూ రష్యానో, చైనానో, భారత దేశాన్నో ఉటంకిస్తూ వస్తూంటారుగాని, నిజానికి పారిశ్రామిక దేశాలైన స్వీడన్, డెన్మార్క్, ఫిన్‌లాండ్ వంటి దేశాలు అనుసరిస్తున్న ఆర్థిక సిద్ధాంతాలను, నేడు ఆ దేశాల్లో కూడా వస్తున్న మార్పులు గూర్చి పెద్దగా చర్చ జరగకపోవడం శోచనీయం. నిజానికి వియత్నాం యుద్ధం తరువాత, నల్లవారి విముక్తి పోరాటాల ప్రభావం బాగా పెరిగి అమెరికా రాజకీయాలు చాలా మార్పులకు గురౌతూ వస్తున్నాయి. మనిషికి కావలసిన తిండి, బట్టలకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Indialo+Samajika+Parinamam](http://kinige.com/book/Indialo+Samajika+Parinamam)**

* * *